RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 333 పేజీలు - 08 గురువారం 23 అక్టోబర్ 2025

## బంగారం వెండి ధరల్లో దిద్దుబాటు

### - బంగారం 9వేలు.వెండి 7వేల తగ్గుదల



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



## అయ్యప్ప సన్నిధిలో రాష్ట్రపతి

**తొలి అక్షరం/తిరువనంతపురం,అక్టోబర్ 22:** కేరళ పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు చేరుకున్నారు. ఇరుముడితో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆరు కాన్వాయ్‌లతో ద్రౌపది ముర్ము శబరిమలకు చేరుకున్నారు. రాష్ట్రపతి కోసం నిబంధనలు సడలించిన అధికారులు వాహనాల్లో శబరిమల చేరుకునేలా ఏర్పాట్లు చేశారు అంతకుముందు శబరిమలకు వెళ్తున్న క్రమంలో రాష్ట్రపతి పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు ఆమె హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ప్రమదం ప్రాంతంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో హెలికాప్టర్ ల్యాండ్ అవుతున్న సమయంలో ఒక్కసారిగా హెలిప్యాడ్ కుంగిపోయింది. హెలికాప్టర్ చక్రం హెలిప్యాడ్ కాంక్రీట్‌లో కూరుకుపోయింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను సరిచేశారు.




## రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం మిగతా2లో...




## తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

- సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు
- ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం
- నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే మిగతా2లో...


## ఇద్దరి కన్నా ఎక్కువైనా'..

# ఇక పోటీకి సై!

**గవర్నర్ ఆమోదమే తరువాయి..30 ఏళ్ల నిబంధనకు తెర**

**ఆర్డినెన్స్ జారీపై నేడే తెలంగాణ కేబినెట్ నిర్ణయం**

**ఇద్దరు పిల్లలు అంతకంటే ఎక్కువ సంతానం కలిగిన వారికోసం చట్ట సవరణ కోసం ఆర్డినెన్స్ జారీపై మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటుంది.అనంతరం గవర్నర్ ఆమోదానికి పంపనున్నారు.**





**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై మిగతా2లో...



## త్వరలోనే చోక్సీ అప్పగింత

### - కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం మిగతా2లో...

## బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా..?

### - దౌర్భగ్యస్థితి కాంగ్రెస్ సర్కారు : బండిసంజయ్ ఫైర్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** పెండింగ్ బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ లాగా సీఎం రేవంత్‌రెడ్డి ఫీల్ అవుతున్నారని, కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా పెండింగ్ బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉన్నదని కేంద్రమంత్రి బండిసంజయ్ ఫైర్ అయ్యారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మిగతా2లో...

## గాలి మాటలతో ఎంతకాలం మోసం

- మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు మిగతా2లో...




## సృష్టి ఫెర్టిలిటీ కేసులో స్పీడ్ పెంచిన ఈడీ

## రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి




- ఆధునిక పద్దతుల్లో
- అవసరాల మేరకు నిర్మాణాలు
- ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారలు సిద్ధం చేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### - కోదండరామ్ మద్దతు కోరిన పిసిసి చీఫ్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మిగతా2లో...

# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు రానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్‌లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

# రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# త్వరలోనే చోక్సీ అప్పగింత

(మొదటి పేజీ తరువాయి)

చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120–, 201, 409, 420, 477కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకుపైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

# ఇద్దరి కన్నా ఎక్కువైనా'.. ఇక పోటీకి సై!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్‌ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్‌ఆర్‌ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

# బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా..?

(మొదటి పేజీ తరువాయి)

మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకర్‌మఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రుంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో స్పీడ్ పెంచిన ఈడీ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** రాష్ట్రంలో ఒక్కసారిగా సంచలనం రేకెత్తించిన సృష్టి ఫెర్టిలిటీ కేసుల్లో ఈడీ అధికారులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగేఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలి డాక్టర్ నమ్రతపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుంచి రూ. 20 నుంచి 40 లక్షల వరకు నగదును డాక్టర్ నమ్రత్రా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ. 50 కోట్ల నగదు డాక్టర్ నమ్రత్రా సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం నగదును హావాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్ద ఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ సోదాల్లో భాగంగా హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు బ్యాంక్ అకౌంట్లతో పాటు సృష్టి రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని జంటలను లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమ్రత్రా వ్యవహారాలు నడిపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

# గాలి మాటలతో ఎంతకాలం మోసం

(మొదటి పేజీ తరువాయి)

మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

# చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** పండగల సందర్భంలో చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 23, 28తేదీల్లో చర్లపల్లి-దనపూర్(07049)రైళ్లు, 24,29 తేదీల్లో దనపూర్-చర్లపల్లి (07092) రైళ్లు, 26న చర్లపల్లి- దనపూర్ (07049), 27న దనపూర్-చర్లపల్లి (07050)ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు అధికారులు వివరించారు. ఈ ప్రత్యేక రైళు వచ్చి వెళ్లేప్పుడు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, కట్ని, మైహర్, సత్నా, ప్రయాగ్‌రాజ్ చౌకి, పండిట్. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, బక్సర్, అరా స్టేషన్‌లలో ఆగుతాయని పేర్కొన్నారు.

# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ గురువారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ది పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షాలతో ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# జంటజలాశయాలకు వరదనీరు

## - రెండు గేట్లు ఎత్తి నీటి విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్22:** జంట జలాశయాలు మరోమారు నిండుకుండల్లా కళకళలాడుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు మరోసారి నిండాయి. వికారాబాద్, తాండూర్, మోమిన్?పేట, మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భారీగా ఇన్‌ఎలో వస్తున్నది. వరద ఉధృతి పెరగడంతో గేట్లు తెరిచి దిగువకు మూసీలోకి నీటిని వదులుతున్నారు. ఈ జలాశయాలకు సంబంధించి రెండు గేట్లను పైకి ఎత్తారు జలమండలి అధికారులు. జలాశయాల గేట్లను ఎత్తి నీటిని మూసిలోకి వదిలిపెడుతున్నారు.

# ఇనుగుర్తి ప్రభుత్వ హైస్కూల్‌కి కంప్యూటర్‌ను బహుకరించిన యువ దాత భుక్య శోభన్‌బాబు

**జ్ఞాన దేవాలయం ఋణం తీర్చుకున్న పూర్వ విద్యార్థి: డిజిటల్ విద్యకు మార్గం**

**విద్యార్థులకు సాంకేతిక కానుక: 'సేవే సంతోషం' నినాదంతో శోభన్‌బాబు సేవ**

**నా ఎదుగుదలకు కారణం ఈ బడే": ఉద్వేగంగా మాట్లాడిన యువ నాయకుడు**

**పాఠశాల అభివృద్ధికి ప్రేరణ: ప్రధానోపాధ్యాయురాలు, తల్లిదండ్రుల అభినందనలు**





**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 22:** ఇనుగుర్తి గ్రామానికి చెందిన యువ నాయకుడు, సామాజిక సేవకుడు శ్రీ భుక్య శోభన్‌బాబు తాను చదువుకున్న పాత విద్యా సంస్థ అయిన ఇనుగుర్తి ప్రభుత్వ హైస్కూల్‌కు ఒక కంప్యూటర్‌ను బహుకరించి, తన మాతృ విద్యా సంస్థపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన స్నేహితులు (దేవేందర్, మధు, వీరేష్, యకన్న, రాజు, రంగన్న, లక్ష్మణ్, అశోక్), ప్రధానోపాధ్యాయురాలు రూపా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన స్నేహితులు, శోభన్‌బాబు గ్రామాభివృద్ధి, విద్యా ప్రోత్సాహం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించారని కొనియాడారు. శోభన్‌బాబు మాట్లాడుతూ, "నేను ఈరోజు ఉన్న స్థాయికి చేరుకోవడానికి కారణం ఈ పాఠశాలే. అదే పాఠశాలకు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం. ఈ కంప్యూటర్ ద్వారా విద్యార్థులు డిజిటల్ విద్యను నేర్చుకొని సాంకేతికంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను," అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపా రాణి మరియు తల్లిదండ్రుల ప్రతినిధి సపోర్ట్ రవి మాట్లాడుతూ, శోభన్‌బాబు దాతృత్వాన్ని, సేవా భావాన్ని అభినందించారు. ఈ కంప్యూటర్ విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ అవకాశాలను విస్తరిస్తుందని తెలిపారు. "సేవే సంతోషం, విద్యే అభివృద్ధి" అనే సంకల్పంతో శోభన్‌బాబు నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఆయన చేసిన ఈ సహాయం విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తిని పెంచింది.

# ఎస్పీ సేవలు ప్రశంసనీయం





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 22:** ఎస్పీ సేవలు ప్రశంసనీయమని హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ రైట్స్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ కొని ఆడారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ అధికారి కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దులో సైనికులు ఎంత ముఖ్యమో దేశంలో పోలీసు వ్యవస్థ అంతే అవసరం దానికి అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శశిధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే యూరియా సమస్యలు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయడము, వరదల సమయంలో జిల్లాలోని 18 మండలాల ఎస్సైలను, సిఐలను, డీఎస్పీలను అలర్ట్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడడంలో ఎంతగానో కృషి చేశారని కొని ఆడారు. డ్రగ్స్ విషయంలో వారు చేస్తున్న సేవలకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారిని అభినందించి సన్మానించారు . పోలీస్ వ్యవస్థ అంటేనే నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య. మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ పాక ధర్మేశ్వరరావు. జాయింట్ సెక్రెటరీ గండి మురళి తదితరులు ఉన్నారు.

# షాద్‌నగర్ జోనల్ స్థాయి బాలబాలికల క్రీడా టోర్నమెంట్

**● క్రీడారంగంలో సత్తా చాటిన ఇండియన్ హెడ్స్ విద్యార్థి లక్ష్మీకాంత్**






**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 22:** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ జోనల్ లెవల్ బాయ్స్ , గర్ల్స్ సెలెక్షన్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం ఆరు మండలాల జట్లు పాల్గొని, తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి. అండర్-14 విభాగంలో ఫరూక్ నగర్ మండల బాలబృందం అద్భుతమైన ప్రదర్శనతో రన్నర్స్-అప్ స్థానాన్ని సాధించి, సిల్వర్ మెడల్‌తో అలరించింది. ఈ జట్టులో ముఖ్య పాత్ర పోషించిన ఇండియన్ హైట్స్ స్కూల్ విద్యార్థి లక్ష్మీకాంత్ తన అసాధారణ ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించాడు. మ్యాచ్‌లో అతని వేగవంతమైన రన్స్, డైనమిక్ ఫీల్డింగ్ ప్రదర్శనలు జట్టును రెండో స్థానానికి నడిపాయి. ఈ ప్రతిభావంతుడైన ప్రదర్శనకు గుర్తింపుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నుంచి సిల్వర్ మెడల్‌ను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ హైట్స్ స్కూల్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ...లక్ష్మీకాంత్ వంటి విద్యార్థులు మా స్కూల్ కు గర్వకారణం. అతని క్రీడా పట్ల అచంచలమైన తపన, క్రమశిక్షణ మిగిలిన అందరికీ మార్గదర్శకం. ఇలాంటి విజయాలు మా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని మరింత పెంచుతాయని అభినందాలు తెలిపారు. స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు కూడా లక్ష్మీకాంత్‌ను ముఖ్యంగా ప్రశంసించారు. ఈ టోర్నమెంట్ ద్వారా ఎంపికైన జట్లు త్వరలో జిల్లా స్థాయి పోటీలకు బయలుదేరనున్నాయి. క్రీడా ద్వారా బాలబాలికల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, బృంద సహకారం ఆచరణలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ హైట్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయని,డైరెక్టర్ మహేష్, విశ్వేశ్వర్, జగదీష్ మరియు పిఈటీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోరిక కోరితే వెంటనే నెరవేరే క్షేత్రం నిజాంపేట్ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం

**కార్తీకమాస తొలి రోజు విశేష పంచామృతాభిషేకం ఘనంగా**

**ఒకే ప్రాంగణంలో ఆంజనేయ స్వామి, సదాశివుడు, నాగేంద్ర స్వామి, నవగ్రహాల సన్నిధి**

**భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చిన పవిత్ర దివ్యక్షేత్రం**

**వీసా, ఉద్యోగం, ఆరోగ్యం, శాంతి అన్నింటికీ స్వామి ఆశీస్సులు లభించే స్థలం**

**నాగదోషాలు, గ్రహదోషాలు తొలగించే శక్తివంతమైన క్షేత్రం**

**నవంబర్ 1న విశేష సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం**

**ప్రతి మంగళవారం విశేష ఆకు పూజ, అభిషేకం, అన్నదాన కార్యక్రమం**

**స్వామి దర్శనం వల్ల కలుగునది శాంతి, సౌభాగ్యం, విజయము**








**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 22:** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఈరోజు కార్తీకమాస తొలి రోజు సందర్భంగా విశేష పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించబడింది. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి సన్నిధిలో ప్రార్థనలు చేశారు. "జయ శ్రీరామ్, జయ హనుమాన్" ఓం నమశ్శివాయ నినాదాలతో దేవాలయం ప్రాంగణం మార్మోగింది. ఈ దేవాలయానికి ప్రత్యేకత ఏమిటంటే ు ఒకే ప్రాంగణంలో అభయ ఆంజనేయ స్వామి, సదాశివుడు (శివలింగం), నాగేంద్ర స్వామి, నవగ్రహాలు ఒకే చోట వెలసి ఉండటం. ఈ సమిష్టి సన్నిధి ఈ ఆలయాన్ని ప్రాంతంలోనే అత్యంత దివ్యమైన క్షేత్రంగా నిలబెడుతుంది. అర్చకులు పవన్ స్వామి మాట్లాడుతూ – మన అభయ ఆంజనేయ స్వామి గుడి చాలా శక్తివంతమైన క్షేత్రం. ఎవరు ఏ కోరిక కోరినా ు అది వీసా కావచ్చు, ఉద్యోగం కావచ్చు, కుటుంబ శాంతి కావచ్చు ు స్వామి అనుగ్రహంతో ఆ కోరికలు తప్పక నెరవేరుతాయి. చాలా మంది భక్తులు స్వామి కృపతో వీసా పొందారు," అని తెలిపారు. అలాగే ఆయన వివరించారు ప్రతి మంగళవారం విశేష ఆకు పూజ, అభిషేక కార్యక్రమాలు జరుగుతాయి. నవగ్రహాల పూజల ద్వారా గ్రహశాంతి కలుగుతుంది. నాగేంద్ర స్వామి సన్నిధి వల్ల నాగదోషాలు తొలగిపోతాయి. నవంబర్ 1న విశేష సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుంది. భక్తులు తప్పక పాల్గొని స్వామి కృప పొందాలని కోరుతున్నాం," అని చెప్పారు. భక్తులు చెబుతున్నారు –ఇక్కడ కోరిక కోరినవెంటనే నెరవేరుతుంది. స్వామి ఆశీస్సులతో జీవితంలో శాంతి, సౌభాగ్యం కలుగుతుంది," అని తెలిపారు

# తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షునిగా క్యామ మల్లేష్ కురుమ

**- ఎన్నికైన సందర్భంగా హర్షనీయం అన్న మల్లపురం కురుమ సంఘం**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన క్యామ మల్లేష్ కురుమ ఎన్నిక కావడం హర్షనీయం. మల్లాపురం కురుమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో కురుమ సంఘం సీనియర్ నాయకులు కర్రె చంద్రశేఖర్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కురువ సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన క్యామ మల్లేష్ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు. విద్యార్థి దశలోనే రాజకీయాల పట్ల ఆసక్తితో ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాల ఫౌండర్ గా,2013 నుంచి కురుమ సంఘం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2024 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా కురుమ సమాజాన్ని రాజ్యాధికార దిశగా అడుగులేసిన జననేత క్యామ మల్లేష్ కురుమకి ఆర్థిక శుభాకాంక్షలు తెలపడానికి మల్లాపురం గ్రామం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. యువ కురుమ సంఘం అధ్యక్షుడు మోటే శేఖర్ కురుమ,ఒగ్గు మల్లేష్ కురుమ, గవ్వల నవీన్ కురుమ,కర్రె మధుపందు,కర్రె చింటూకురుమ, కడెం శ్రీధర్ కురుమ,కర్రె గణేష్ కురుమ,ఒగ్గు శేఖర్ కురుమ, పుల్లోల శ్రీనుకురుమ,కర్రె శ్రీకాంత్ కురుమ,గవ్వల రాజు కురుమ, పుల్లోల శేఖర్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో సెలూన్ షాపు దగ్ధం

**నష్టపరిహారం చెల్లించటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బీర్ల**







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వేణు కాంప్లెక్స్ పైన విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో సెలూన్ షాపు పూర్తిగా దగ్ధమైంది. గుండ్ల గూడెం గ్రామానికి చెందిన బొప్పాపురం కిష్టయ్య జీవనోపాధి కోసం వేణు కాంప్లెక్స్ పైన షట్టర్ కిరాయికి తీసుకొని కటింగ్ గడ్డం చేసుకునేవాడు. బుధవారం రాత్రి సమయంలో షాప్ లో మంటలు వస్తున్న సందర్భంగా గమనించిన పోలీసులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి మంటలు ఆరిపారు. అప్పటికే షాపు మొత్తం దగ్ధమైంది. 10 లక్షల రూపాయలు నష్టం జరిగిందని బాధితుడు చెబుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ భాదిత కుటుంబాన్ని పరమర్శించి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో చరవాణిలో మాట్లాడగా వారు వెంటనే స్పందించి ప్రభుత్వ నుండి నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన కుటుంబం అధైర్య పడుద్దని భరోసా చెప్పారు.

# తూర్పుగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. యాదగిరిగుట్ట డిపో బస్ ఆలేరు నుండి ఉదయం 8:00 గంటలకు బయలు దేరి తూర్పుగూడెం గ్రామానికి 8:30 గంటలకు రావాలి. ఆలేరు నుండి సాయంత్రం 5:00 గంటలకు బయలు దేరి తూర్పుగూడెం గ్రామానికి 5:30 వరకు రావాలి. బస్ రాక పోవడం వలన విద్యార్థులు. గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దయచేసి బస్ సౌకర్యం కల్పించాలని బండి రాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# గిరి ప్రదక్షిణలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా గిరిప్రదక్షిణలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి దాతారుపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు సంబంధించి "ప్రతి రైతు ధాన్యం గింజ కూడా విలువైనదని ప్రభుత్వం ప్రతి రైతుకు అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వడ్ల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభం సందర్భంగా అన్నారు. రైతు శ్రమకు తగిన గౌరవం,సరైన ధరకు ధాన్యం కొనుగోలు,తక్షణ చెల్లింపులు ఇదే తెలంగాణ ప్రభుత్వ విధానం అని అన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామానికి చెందిన బొల్లంపల్లి మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బుదవారం రోజున పరామర్శించారు. మల్లారెడ్డి ఆత్మశాంతి చేకూరాలని కోరుకున్నారు.

## బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** జూబ్లీహిల్స్ బుధవారం బోరబండ డివిజన్ పరిధిలో బూతు స్థాయి నాయకులతో సమావేశాన్ని ఏర్పరిచిన డివిజన్ ఇంచార్జ మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి మరియు క్లస్టర్ ఇంచార్జిలు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్యగౌడ్ ,గ్యాదర్ కిషోర్ కుమార్ , రవీందర్ కుమార్ , నోముల భగత్,మరియు ఎమ్మెల్సీలు,రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈ నెల 25 లోపు యంత్రికరణ కోసం దరఖాస్తు చేసుకోండి

### మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్




**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 22:** మండలరైతులు వ్యవసాయ పనిముట్లు కోసం రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాటిరి స్ప్రియర్స్, పవర్ స్ప్రేయర్, ట్రాక్టర్ పని ముట్లు, రోటావిడర్స్, బ్రష్ కటర్స్, పవర్ వీడర్లు మరియు స్ట్రా బేలర్ కావలిసిన రైతులు రైతు వేదిక, నరసింహుల పేట వద్దకు దరఖాస్తు సంప్రదించగలరనీ మనవి లేదా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించగలరు. SC ST రైతులకు మరియు జనరల్ మహిళా రైతులకు 50% సబ్సిడీ మరియు ఇతరులకు 40% సబ్సిడీ ఉంటుంది. అప్లికేషన్ తీసుకోవటం చివరి ఈ నెల 25.10.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించగలరనిఆయన అన్నారు

### మునిపంపుల దుబ్బాక ఐకెపి సెంటర్లను పరిశీలించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 22:** రామన్నపేట మండలం దుబ్బాక మునిపంపుల వద్ద కొనుగోలు కేంద్రాలను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించి రైతులకు తగు సూచనలు తెలిపినారు వరి ధాన్యాన్ని అరబిట్టి మ్యాచర్ వచ్చే విధంగా రైతులు చూసుకోవాలని చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపినారు రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి ,ఆర్ఐ రాజేష్ కుమార్ , ఎంపీఓ రాహుఫ్ఏపిఎం జానీ, సిసి గోగు వెంకన్న పాల్గొన్నారు

## కార్తీక మాసం పురస్కరించుకొని ఆకాశ దిపాన్ని ఏర్పాటు చేయించిన చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక బొడ్రాయి ఆంజనేయస్వామి దేవస్థానం నందు కార్తీక మాసం పురస్కరించుకొని ఆకాశదీపం ఏర్పాటు చేయించిన ఆలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం లో ఆలయ డైరెక్టర్ లు సోమ సత్తి రెడ్డి,కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొళకనూరి శంకర్, దేవానబోయిన వీరాస్వామి, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, ఆలయ ఎక్సఫిషియో మెంబెర్ బూర్గుపల్లి భవి శాస్త్రిఅయ్యగారు, బూర్గు రజిని శాస్త్రి, లైశెట్టి వినయ్,బైరు రాజు,మహిళా భక్తులు చల్లా విజయ, రాపాక మంజుల, చల్లా కల్పన, అయిలా సరస్వతి, ఎడ్ల స్వాతి,శారదా తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపులలో ఉచిత కంటి పొర చికిత్స శిభిరం

- ప్రారంభించిన ఎంఎల్ఏ వేముల వీరేశం, కలెక్టర్ హనుమంత రావు
- దేవిరెడ్డి రాం రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కంటి పొర చికిత్స శిభిరం









**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 22:** గ్రామీణ పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి దాతలు ముందుకొచ్చి అనేక గ్రామాల్లో కంటిచూపున అందించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మునిపంపుల గ్రామంలో దేవి రెడ్డి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం శంకర్ నేత్రాలయ కంటి ఆసుపత్రి డాక్టర్లతో దేవి రెడ్డి సావిత్రమ్మ, వీరేందర్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభం జరిగింది. మండలంలో సుమారుగా 14 గ్రామాలకు 8 రోజులపాటు నిర్వహించే ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ప్రారంభోత్సవం భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసనసభ్యులు వేముల వీరేశం,జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల్లో కంటిచూపు సమస్య ఒకటని కనీసం వైద్యం చేయించుకోవడానికి గ్రామీణ ప్రజల దగ్గర డబ్బులు లేక, కనీస అవగాహన లేక కంటి చూపు మందగించి దీర్ఘకాలికంగా ఇబ్బంది పడుతున్నారు. మానవత్వంతో ఇలాంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని. ప్రజలందరూ ఈ కంటి చూపు చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ ) గుమ్మి చక్రవర్తి రెడ్డి, నిర్వాహకులు దేవి రెడ్డి సావిత్రమ్మ, దేవిరెడ్డి పద్మ- వీరేందర్ రెడ్డి, టాస్క్ చైర్మన్ సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పిడి ఉపేందర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ లాల్ బహుదూర్, ఎంపీడీవో రాములు, ఎంపీ ఓ రహోఫ్, ఆర్ఐ రాజేశ్వర్, వైద్యులు డాక్టర్ అశ్విని కుమార్, ఏపిఎం జానీ, వెలుగు సిసి వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, కుటుంబ సభ్యులు గుమ్మి రామ్ రెడ్డి, వెంగల్ రెడ్డి, శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ భానుప్రకాష్,సభాధ్యక్షులు తొ లుపునూరి చంద్రశేఖర్, నిర్వాహకులు గాదె శోభా రాణి, బొడ్డుపల్లి వెంకటేశం, గంటెపాక శివ కుమార్, కట్ట యాదయ్య, మన్నెం పద్మారెడ్డి,ఉడుతల శ్రీనివాస్,తాళ్లపల్లి జితేందర్, ఉయ్యాల నర్సింహా, బాదే బిక్షం,జోగుల సాయి కుమార్, చింత గిరి బాబు, తోలుపునూరి శ్రీనివాస్, బత్తిని సందీప్, మేడి అరుణ్, బూడిద ఆదిత్య, మచ్చగిరి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్‌లలో విస్తృత తనిఖీలు

### అంజుమ్ ఆబిదా పర్యవేక్షణలో 22 షాపుల తనిఖీలు.. డ్రగ్స్ యాక్ట్ ప్రకారం చర్యలు




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 22:** రంగారెడ్డి జిల్లా పరిధిలోని కందుకూర్, షాద్‌నగర్ డివిజన్‌లలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ ఉప డైరెక్టర్ అంజుమ్ ఆబిదా పర్యవేక్షణలో అధికారులు సమగ్రంగా చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మొత్తం 22 మెడికల్ షాప్‌లను, అందులో కొన్ని ఆసుపత్రులకు అనుబంధ ఫార్మసీలను కూడా తనిఖీ చేశారు. తనిఖీలలో పాల్గొన్న అధికారులు మందుల లైసెన్స్‌లు, ఫార్మసిస్ట్ హాజరు, నిల్వ ఉంచిన ఔషధాల గడువు తేదీ, మత్తు పదార్థాల రిజిస్టర్ వంటి అంశాలను సవివరంగా పరిశీలించారు. తనిఖీ చేసిన అన్ని ఫార్మసీలు చెల్లుబాటు అయ్యే డ్రగ్ లైసెన్స్‌లతో నడుస్తున్నాయని, అలాగే నమోదిత ఫార్మసిస్ట్‌ల పర్యవేక్షణలోనే అమ్మకాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే, కొన్ని చోట్ల చిన్నచిన్న ఉల్లంఘనలు గుర్తించడంతో, సంబంధిత ఫార్మసీలపై డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1945 ప్రకారం తగిన చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఉద్యోగులు మరియు ప్రజలు మందుల కొనుగోలులో జాగ్రత్తగా ఉండాలని, లైసెన్స్ లేని ఫార్మసీల నుండి మందులు కొనరాదని అధికారులు సూచించారు. అలాగే, నాణ్యత లేని లేదా గడువు తీరిన మందులు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## షాద్ నగర్‌లో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

- సీఐ విజయ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ తనిఖీలు





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 22:** షాద్ నగర్ పట్టణ పరిధిలోని ఎలికట్ట చౌరస్తాలో సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై చర్యలు చేపట్టారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, హెల్మెట్ వంటి అంశాలను సవివరంగా తనిఖీ చేశారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ విజయ్ కుమార్ తెలిపారు. అలాగే, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి తప్పిదాలకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉద్యోగ వాణి కార్యక్రమం: జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు జిల్లాలోని ఉద్యోగుల కోసం కలెక్టర్ కొత్త చొరవ - యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు-అటెండర్ స్థాయి నుండి జిల్లా అధికారుల వరకు-తమ పని సంబంధిత లేదా వ్యక్తిగత ఫిర్యాదులను నేరుగా కలెక్టర్‌కు తెలియజేయడానికి జిల్లా కలెక్టర్ కొత్త చొరవను ప్రవేశపెట్టినారు. ఉద్యోగులు ప్రతి గురువారం కలెక్టరేట్‌లో ప్రజా వాణి సందర్భంగా కలెక్టర్‌ని కలవవచ్చు. పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్‌లు,పదోన్నతులు, భూమి లేదా స్థానిక విషయాల వంటి సమస్యలను లేవనెత్తవచ్చు. డిప్యుటేషన్ మరియు బదిలీ అభ్యర్థనలు పరిగణించబడవు. ఉద్యోగులు తమపై అధికారుల నుండి ముందస్తు అనుమతితో హాజరు కావాలి. ప్రతి ఉద్యోగి యొక్క ఆందోళనను విని పరిష్కరించేలా ప్రజలను కేంద్రీకరించే అడుగు. తెలంగాణ యాదాద్రి భువనగిరి ప్రజావాణి గుడ్ గవర్నెన్స్ ఎంప్లాయీ వెల్ఫేర్ ఐపీఆర్ తెలంగాణ పనిచేస్తుంది.

## మృతుడు బయ్యని నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

- కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో లగ్గాని రంగయ్య ఆధ్వర్యంలో అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో బయ్యని నరసింహ మరణించడం జరిగింది. వారి కుటుంబాలనికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ లగ్గాని రంగయ్య ఆధ్వర్యంలో ?5000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్,మాజీ వైస్ ఎంపీపీ బూడిది రాములు,దుంపల కిషన్ రెడ్డి,లగ్గాని లక్ష్మీనారాయణ, దుంపల సురేందర్ రెడ్డి,లగ్గాని మల్లేష్,చెవ్వ ఉప్పలయ్య, కొంకనం మహేష్,ఐలయ్య, బోనగిరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునిగా మారిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 22:** రామన్నపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్కూల్‌లో ఎంత మంది టీచర్స్ ఉన్నారు. అందరూ వస్తున్నారా లేదా అని రిజిస్టర్ తనికి చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా స్కూల్ కి రాని సిబ్బంది ని సస్పెండ్ చేయమని డి ఈ ఓ ని ఆదేశించారు .స్కూల్ లో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు .10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం పెడుతున్నారు లేదా అని అడిగారు. 10 వ తరగతిలో విద్యార్థులకి గణిత పాఠాలు చెప్పారు. విద్యార్థుల చేత లెక్కలు చేయించారు. విద్యార్థులు అందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి అన్నారు. పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేసి ఎందుకు రాలేదు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎవరు కూడా స్కూల్ ఆబ్సెంట్ కాకుండా చూడాలని తెలిపినారు రికార్డ్ అసిస్టెంట్ కె. చక్రపాణిఆఫీస్ సబార్డినేటర్ కోటేశ్వరుని సస్పెండ్ చేసినారుకోసమేరకు ఏమనగారామన్నపేట మండల వ్యాప్తంగా గెజిటెడ్ హెడ్మాస్టర్ అని చెప్పుకునేవారు దుబ్బాక నుండి ఎన్నారం వరకు రామన్నపేట నుంచి కొమ్మాయిగూడెం వరకు జనం పెల్లి నుంచి కక్కిరేణి వరకు వెల్లంకి నుంచి ఇంద్రపాలనగరం వరకు విద్యార్థులకు పాఠాలు బోధించడం లేదనిఒకరు ఇద్దరు మాత్రమే పాఠాలు చెబుతున్నారని మిగతావారు పాటలు చెప్పడం లేదని తల్లిదండ్రులు అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు

## మీడియాపై బెదిరింపులు సరి కాదు

- తెలంగాణ ఎస్సీ,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్.



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నుండి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్థబంగా ఉన్న మీడియా కార్యాలయాలపై దాడి చేయడం సిగ్గుమాలిన చర్యలేనని తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్ ప్రకటనలో తెలిపారు. నమస్తే తెలంగాణ వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడిని ఖండించారు. ఏ రాజకీయ పార్టీ గాని, ప్రజాప్రతినిధి దాని ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబంగా ఉన్న మీడియా వ్యవస్థపై బెదిరింపులకు దిగుతూ, కార్యాలయాలపై దాడులు నిర్వహించడం సబబు కాదన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై కథనాలు రాసే స్వేచ్ఛ పత్రికలకు రాజ్యాంగం హక్కును కల్పించిందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి తగిన ఆధారాలతో తగిన ఖండనలు ఇవ్వటం సరైన పద్ధతని, బెదిరింపులకు, భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటన స్వేచ్ఛపై దాడి సరికాదని, తక్షణమే పత్రిక కార్యాలయంపై దాడికి దిగినవారిని అరెస్టుచేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అలాగే దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పది : సబ్ కలెక్టర్ నారాయణ అమిత్





**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 22:** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని సబ్ కలెక్టర్ నారాయణమిత్ అన్నారు. కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకోని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో బుధవారం పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి, శివ స్వామి, దుర్గా మాత మాలధారణ చేసిన స్వాములకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ నారాయణమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేసి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత అలవరుడుతుందని, ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. మాలధారణ చేసిన స్వాములు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. కాగా ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 2000 మంది స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లు అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, గుడిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు అలా.. నేడు ఇలా..!

**ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు తీరిన సమస్య**

**చేగూరు గ్రామంలో 26 మంది రైతులకు ఊరట**

**46 ఎకరాల్లో విరుద్ధంగా రక్షిత "కౌలుదారు పిటి" నీ తొలగించిన అధికారులు**

**ధరణి లోపాలతో చాలా ఏళ్లుగా సమస్యలు ఎదుర్కొన్న రైతాంగం**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానించిన బాధిత రైతులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 22:** నాడు గత ప్రభుత్వంలో ధరణి లోపాల వల్ల 26 మందికి చెందిన 45 ఎకరాల భూమి రికార్డులో రక్షిత కౌలు దారు (పిటి) రావడంతో రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏళ్ల తరబడి కనీసం రైతుబంధు, అదేవిధంగా రైతు భరోసా డబ్బులు రాకుండా రైతంగం రికార్డుల్లో వచ్చిన అవకతవకల వల్ల ఇబ్బందులు పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో గ్రామ నాయకుల సహకారంతో ఇప్పుడు ఆ సమస్య తీరింది. విషయం ఏమిటంటే నందిగామ మండలం చేగురు గ్రామంలో దాదాపు 26 మంది రైతులకు సంబంధించిన 45 ఎకరాల భూమి విషయంలో ధరణి లోపాల వల్ల రికార్డులలో సంబంధం లేకుండా పిటి రావడం జరిగింది. దీంతో 26 మంది రైతులు గత ప్రభుత్వంలో అనేకమంది అధికారులకు పెద్దలకు ప్రజాప్రతినిధులకు సైతం మొరపెట్టుకున్నారు. అయితే రైతుల సమస్య తీరలేదు. ఆ తర్వాత కొందరు పిటి తొలగిస్తామని ఎకరాకు 26 లక్షల చొప్పున కూడా సెటిల్మెంట్ చేయాలని అడిగిన దాఖలాలు ఉన్నట్లు రైతులు గుర్తు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు 26 మంది రైతులు గ్రామ నాయకుల సహాయంతో ఆశ్రయించారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ కలెక్టర్ నారాయణరెడ్డి తో ఈ విషయాన్ని సంప్రదించారు. వాస్తవాలు పరిశీలించిన కలెక్టర్ కార్యాలయ సిబ్బంది స్థానిక రెవెన్యూ సిబ్బంది రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టారని తెలిపారు. దీంతో 26 మంది రైతులకు సంబంధించిన 45 ఎకరాల్లో ఉన్న పీటీ రికార్డులను వెంటనే పరిశీలించి తొలగించారు. అనేక ఏళ్లుగా రైతుబంధు రైతు భరోసా లేకుండా కాలం వెళ్లి తీసిన రైతాంగం ఇప్పుడు ఈ సమస్య తీరడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో తమకు న్యాయం జరిగిందని గతంలో కొంతమంది నాయకులు ఎకరా చొప్పున డబ్బులు డిమాండ్ చేసిన సంఘటనను సైతం తాము మరువలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను స్థానిక క్యాంపు కార్యాలయంలో గ్రామస్తులు పెద్దలు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తదితరుల నేతృత్వంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రైతులు రాజు రెడ్డి మల్లారెడ్డి పాపా నరేష్ శంకర్ దేవేందర్ నరసింహ పోచయ్య జంగయ్య రాజు, శ్రీశైలం ఆనందం తదితరులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

# అన్నదాన కార్యక్రమానికి 50వేల రూపాయలు విరాళంగా అందజేసిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్





**తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 22:** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలోని కోదండ రామాలయం గుడిలో స్వాములకు 41 రోజులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ . అనంతరం ఆ స్వామివారి మహా అన్న ప్రసాద వితరణ చేశారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి 50వేల రూపాయలు అన్నదాన కార్యక్రమం కొరకు విరాళంగా అందజేసిన. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఈ 41 రోజు అన్నదాన కార్యక్రమంలో అందరూ పాల్గొని అన్న ప్రసాదాన్ని అందరూ స్వీకరించమని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, మండల నాయకులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహాపాదయాత్రకు బయలుదేరిన షాద్ నగర్ స్వాములు..

**గురు స్వామి అంజి యాదవ్ ఆధ్వర్యంలో 14 మంది స్వాముల పాదయాత్ర..**

**నందిగామ అయ్యప్ప దేవాలయంలో ఇరుముడులు..**

**అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయం..**



**తొలి అక్షరం/నందిగామ, అక్టోబర్ 22:** స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. స్వామి పాదం.. అయ్యప్ప పాదం.. అంటూ అయ్యప్ప నామస్మరణతో నందిగామ అయ్యప్ప స్వామి ఆలయం మారుమోగింది.. పెద్ద ఎత్తున హాజరైన స్వాముల భజనలు, పూజా కార్యక్రమాల మధ్య గురు స్వామి అంజి యాదవ్ ఆధ్వర్యంలో 14 మంది అయ్యప్ప స్వాములు పాదయాత్ర మొదలుపెట్టారు. నందిగామ అయ్యప్ప దేవాలయంలో శ్రీ శ్రీ గిరీష్ నాయక్ గురుస్వామి ఆధ్వర్యంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడులు కట్టారు. గురుబ్రహ్మ శ్రీ శ్రీ సతీష్ నాయక్ గురుస్వామి శ్రీశ్రీ గిరీష్ నాయర్ గురు స్వాముల ఆశీస్సులతో గత ఆరు సంవత్సరాలుగా భక్తులు శబరి క్షేత్రానికి పాదయాత్ర చేస్తున్నట్లు గురుస్వామి అంజి యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. పాదయాత్రకు బయలుదేరిన స్వాములలో గురు స్వామి మల్లారెడ్డి (మల్లేష్), అయ్యప్ప స్వాములు శేఖర్, ప్రేమ్, శ్రీను, నాగార్జున రెడ్డి, నవీన్, అనంత్, అయ్యప్ప, వేణుగోపాల్, శ్రీకాంత్, నరేందర్,జంగయ్య ,జగదీష్,అయ్యప్ప, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# కార్తికమాసం ఆరంభం - హరిహరులకూ ప్రియమైన పవిత్ర మాసం

**● దామోదర మాసం, ఊర్జమాసం పేర్లతో పిలువబడే ఈ మాసం - భక్తి, దానం, స్నానం ప్రధానమైనవి ● నదీస్నానం, దీపారాధన, దానములతో కార్తికం పుణ్యఫలం ప్రసాదిస్తుంది ● హరిహర సమైక్యతను స్ఫురింపజేసే కార్తిక మాసం**

**● ప్రతి ఉదయం బ్రహ్మముహూర్తంలో స్నానం - ఆరోగ్యానికీ, ఆధ్యాత్మికానికీ శ్రేయస్కరం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 22:** ఇనుగుర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ – "కార్తికమాసం పరమపవిత్ర మాసం. దీనికే దామోదరమాసం, ఊర్జమాసం అనే పేర్లు ఉన్నాయి. ఈ మాసంలో నదీస్నానం, దీపారాధన, దానం చేయడం ద్వారా కలియుగ మానవులు తక్కువ శ్రమతో ఎక్కువ పుణ్యాన్ని పొందవచ్చు," అన్నారు. అలాగే ఆయన వివరించారు –"హరిహరులకూ ప్రీతికరమైన ఈ మాసం భక్తులకు మోక్షప్రదాయకం. ఈ కాలంలో వాతావరణం ఆహ్లాదకరంగా మారి, పవిత్ర నదీజలాలు మరింత స్వచ్ఛంగా ప్రవహిస్తాయి. బ్రహ్మముహూర్తంలో స్నానం చేయడం ద్వారా కృత్తికా నక్షత్ర కాంతి శరీరంపై పడి అనారోగ్య సమస్యలు దూరమవుతాయి," అని తెలిపారు. "కార్తికమాసం అంతా పర్వదినాలే. ప్రతి రోజు దేవారాధనతో గడిపితే మనసుకు ప్రశాంతి, జీవితానికి శాంతి లభిస్తుంది. కార్తికం హరిహర సమైక్యతకు ప్రతీక," అన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు ఫైల్‌పై సీఎం సంతకం

**కేబినెట్ ఆమోదం అనంతరం గవర్నర్ వద్దకు ఫైల్ పంపే ఏర్పాట్లు**

**పంచాయతీరాజ్ చట్ట సవరణకు సీతక్క, సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం**

**ఇద్దరు పిల్లల షరతు రద్దుతో గ్రామీణ నేతలకు కొత్త అవకాశాలు**

**త్వరలో ఆర్డినెన్స్ జారీ చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయం**

**నెల్లికుదురు మాజీ వైస్ఎంపీపీ వెంకటేష్ సంతోషం వ్యక్తం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 22:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలన్న నిబంధన తొలగింపుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3) సవరణకు



ఫైల్‌పై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఆ వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేశారు. ఈ ఫైల్ ఈ నెల 23న జరగనున్న కేబినెట్ సమావేశంలో ఆమోదం పొందిన అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వద్దకు పంపనున్నారు. గవర్నర్ ఆమోదం అనంతరం ఆర్డినెన్స్ జారీచేసే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. నాయకత్వ లక్ష్యాలు ఉన్న అనేకమందికి ఎన్నికల రంగంలో కొత్త అవకాశాలు దొరకనున్నాయని భావిస్తున్నారు. నెల్లికుదురు మాజీ వైస్ఎంపీపీ వెంకటేష్ మాట్లాడుతూ,ఇద్దరు పిల్లల నిబంధన వల్ల ఎన్నో సంవత్సరాలుగా చాలా మంది వెనుకబడ్డారు. ఇప్పుడు ఆ అడ్డంకి తొలగిపోతే గ్రామాల్లో యువత, మహిళలకు నాయకత్వం వహించే మార్గం సుగమం అవుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి బలాన్నిస్తుంది," అన్నారు.

# జాతీయ క్రీడా అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



**తొలి అక్షరం/నంద్యాల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు భారత ప్రభుత్వము యువజన సర్వీసు, క్రీడా శాఖ 2025 సంవత్సరమునకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం అందించే అత్యున్నత మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న, అర్జున, ద్రోణాచార్య అవార్డులతో పాటు రాష్ట్రీయ ఖేల్‌ప్రోత్సాహన్ పురస్కారాలకు సంబంధించి అర్హులైన క్రీడాకారులు 28 తేది రాత్రి 11:59 గంటల లోపుల ఆన్ లైన్ లో దరఖాస్తుచేసుకొనవలెనని నంద్యాల జిల్లా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, ఎం ఎన్ వి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున నంద్యాల జిల్లా నుండి అర్హులైన క్రీడాకారులు ఈ నెల 28వ తేది లోపు www.dbtyas-sports.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# 24న మండల సర్వసభ్య సమావేశం



**తొలి అక్షరం/ఆళ్లగడ్డ:** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ భవనంలో 24న శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన ఈ మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

# కెజిబివి పాఠశాలకు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ విరాళం




**తొలి అక్షరం/బేతంచెర్ల (అక్టోబర్ 22):** బేతంచెర్ల పట్టణ సమీపంలో ని కస్తూరిబా పాఠశాలకు రోటరీ క్లబ్ అధ్యక్షులు అశ్వర్థనారాయణ , గవర్నర్ సత్తార్ హాజీ, సెక్రటరీ రాజేష్ కుమార్ 1500 లీటర్ వాటర్ స్టోరేజీ ట్యాంక్ ను బుధవారం విరాళంగా ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...విద్యార్థులు పాఠశాల సౌకర్యాలని ఉపయోగించుకొని, బాగా చదవాలని బాల్యం నుంచి సేవాగుణం అలవర్చుకోవలని వారు చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఎస్.అబిదా బేగం మరియు ఉపాధ్యాయ సిబ్బంది, రోటరీ సిబ్బంది రామ్ మూర్తి, మద్దిలేటి,మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

# హొటల్ యజమానులు ప్లాస్టిక్‌ను వినియోగించరాదు

**- హొటల్‌లో ధరలు సామాన్యులకు అందుబాటులో ఉంచాలి**

**- మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్**



**తొలి అక్షరం/బేతంచెర్ల (అక్టోబర్ 22):** బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో హొటల్ యజమానులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం,పరిసరాలు పరిశుభ్రత, వంటగది పరిశుభ్రత,తడి చెత్త,పొడి చెత్త, హొటల్లో పదార్థాల నాణ్యత మరియు సామాన్యునికి అందుబాటులో ఉండే రేట్లు ఉంచాలని హొటల్ యజమాలకి అయన హెచ్చరించారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జిలతో సమావేశం

● పాల్గొన్న మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి ● హాజరైన బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి సతీష్



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 22:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో సోమాజిగూడ డివిజన్ లో మాగంటి సునీతమ్మ ను గెలిపించు కోవటానికి సామాజిక మాధ్యమాలలో నిర్వహించాల్సిన ప్రచార అంశాలపై దివంగత నేత మాగంటి గోపీనాథ్ గారి క్యాంప్ ఆఫీస్ శ్రీనగర్ కాలనిలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి సతీష్,న్యాయవాది దీప్తి, భూత్ ఇంచార్జిలు,సోషల్ మీడియా ఆర్గనైసర్స్,స్థానిక నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి కార్యాలయంలో ఎల్వోసీ అందజేత



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 22:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి కార్యాలయంలో ఎల్ఓసిని అందజేసిన కార్యాలయ సిబ్బంది. ఉప్పరి సిద్ధార్థ తండ్రి రాములు మణికొండ గ్రామం, కోయిలకొండ మండల్, మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన రెండు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందగిరి గుట్ట జాతర ఏర్పాట్ల పరిశీలన

- కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, ఎంపీడీవో వీరబాబు, ఎస్ఐ సంతోష్ రావు

**తొలి అక్షరం/కురవి అక్టోబర్ 22:** వచ్చే నెల 5వ తారీఖున కురవి మండలం కందికొండ గుట్ట మీద జరిగే శ్రీ లక్ష్మి నరసింహా జాతర ఎర్పాట్ల గురించి పరిశీలించిన కురవి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్..కురవి మండల యంపిడిఓ వీరబాబు. సీరోలు ఎస్సై సంతోష్.కాంగ్రెస్ పార్టీ నాయకులు దోంగల జనార్దన్ రెడ్డి. మలిశెట్టి వేణు. రజనీకాంత్. దయ్యాల శ్రీధర్ గౌడ్.ముత్తిలింగం. పాషా. చందు. దేవి పాల్గొన్నారు.

## బిహార్ ఎన్నికలకు వెళ్లేందుకు ఎంఐఎం నేతల సమావేశం...



**తొలి అక్షరం/కరీంనగర్,అక్టోబర్22:** బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్ ఎంఐఎం నేతలు ఎన్నికల ప్రచారానికి వెళ్లేందుకు బుధవారం ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు బీహార్ లోని కిషన్ గంజ్ జిల్లాలోని ఆమూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఎంఐఎం పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ తరపున ప్రచారం చేసేందుకు ఈనెల 25న కరీంనగర్ ఎంఐఎం పార్టీ మాజీ కార్పొరేటర్లు, ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులతో, నగర డివిజన్ కమిటీ అధ్యక్షులతో కలిసి టీంగా తరలి వెళుతున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ ఆతిన కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ షర్ఫుద్దీన్, నాయకులు అజర్ దబీర్, వాజిద్, జమ్మూ, సాజిద్, అంజద్, అన్నేమల్ల సురేశ్, సలీం, సమీ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 2న షాద్ నగర్‌లో సదర్ సమ్మేళనం

● సదర్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

● సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ (దంగు) ● రాజకీయాలకతీతంగా సదర్ నిర్వహించి యాదవుల ఐక్యత చాటాలి..

● అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 22:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో వచ్చేనెల నవంబర్ 2వ తేదీ ఆదివారం రోజు సదర్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ (దంగు) తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ తాలూకా అధ్యక్షులు షాబాద్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం షాద్ నగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గంలోని ఆరు మండలాల యాదవ సంఘం నాయకులు, సభ్యులతో కలిసి సదర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తనను సదరు కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల సంస్కృతి సాంప్రదాయాలను, భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని, ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత జరిగే ఈ సదర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుంది కాబట్టి ఈ సాంప్రదాయాన్ని గత 15 సంవత్సరాలుగా షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈసారి సదర్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సదర్ వేడుకలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా యాదవులందరూ కలిసిమెలిసి ఐక్యతతో సదర్ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సదర్ వేడుకల్లో పార్టీలకతీతంగా ప్రతి ఒక్క యాదవుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు తగిన సూచనలు సలహాలు తెలిపారు. అదేవిధంగా బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ శ్రీనివాస్ (కేశమోని శ్రీనివాస్ యాదవ్) ను శాలువా పూలమాలతో యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాది చీపిరి చంద్రశేఖర్ యాదవ్ ను శాలువా పూలమాలతో సన్మానించారు. మరియు షాద్నగర్ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన నడికుడ ఆంజనేయులు యాదవులు ను కూడా శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సదరు కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను యాదవ సంఘం నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్, సదరు కమిటీ మాజీ అధ్యక్షులు నడికూడ యాదగిరి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, కేశంపేట మండల అధ్యక్షుడు పసుల నర్సింలు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్, యువత జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, రిపోర్టర్ దోంద్ర ప్రవీణ్ యాదవ్, కొందుర్గు మండల అధ్యక్షులు బుయ్యని రవీందర్ యాదవ్, అడ్వకేట్ చీపిరి చంద్రశేఖర్ యాదవ్, అంజి యాదవ్, లింగం యాదవ్, దామోదర్ యాదవ్, నడికూడ అశోక్ యాదవ్, నక్క ఆంజనేయులు యాదవ్, అంజయ్య యాదవ్, చీపిరి శివరాములు యాదవ్, అనీల్ యాదవ్, లింగం యాదవ్, భువనగిరి రఘు యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా 69వ ఎస్జిఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు








**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 22:** మండల పరిధిలోని చర్లపాలెం గ్రామంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 69వ ఎస్జిఎఫ్ఐ జోనల్ స్థాయి కబడ్డీ ఖో-ఖోకో, వాలీబాల్ క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి.బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ట్రస్టు ఫౌండర్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో పాల్గొన్నప్పుడే మానసిక ప్రశాంతత ఏకాగ్రత లభిస్తుందని ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రతిభ సామర్థ్యాలు మెండుగా లభిస్తాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగే ప్రతిభ కలిగిన విద్యార్థులు నియోజకవర్గంలో ఎంతోమంది ఉన్నారని వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం ఇవ్వడమే లక్ష్యంగా,ఉజ్వల భవిష్యత్తును చేకూర్చడమే మా ట్రస్ట్ యొక్క ప్రధాన ధ్యేయమని తెలిపారు.. విద్యార్థులు క్రమశిక్షణ సమయపాలన టీం స్పిరిట్ వంటి విలువలను అలవర్చుకొని పెంచిన తల్లిదండ్రులకు,విద్య నేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సమాజంలో ఉన్నత స్థాయిలో స్థిరపడి ఆదర్శవంతమైన గొప్ప వ్యక్తులుగా చలామణి అవ్వాలని సూచించారు. ఈ క్రీడోత్సవాల నిర్వహణకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.. 1,30,000(ఒక లక్ష ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహకారం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రస్తుత సహకారంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో మరింత ప్రేరణాత్మ కంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.అనంతరం పాఠశాల తరపున అధ్యాపకులు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు క్రీడా అవకాశాలు కల్పించడంలో సామాజిక సేవలతో పాటు,క్రీడా అవకాశాలు కల్పించడంలో ఝాన్సీ రాజ్యాంగ రెడ్డి చూపుతున్న దాతృత్వం సేవా తత్పరత ప్రశంసనీయమని అన్నారు.గతంలో కూడా పల్లికూడా పలు జిల్లాల్లో,విద్య సహాయ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు మహిళా సాధికార త కార్యక్రమాలను నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న సంస్థ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ అని కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి విజేతలైన విద్యార్థులకు బహుమతులు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ జ్యోతి, సీనియర్ పిడి ప్రవీణ్ రెడ్డి, జోనల్ సెక్రెటరీ మల్లయ్య ట్రాస్మ రాష్ట్ర బాధ్యులు హనుమాండ్ల దేవేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు పేరటి యాకోబు రెడ్డి,నాగిరెడ్డి పాఠశాల ఇంచార్జ్ తనుజ స్టాఫ్ సెక్రటరీ యాకూబ్ అలీ, ఉపేందర్ రెడ్డి,జయపాల్ రెడ్డి, కృష్ణ,కవిత,పార్టీ నాయకులు, గ్రామస్తులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఎవరూ ఆపలేరు

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

యూసుఫ్ గూడా డివిజన్ 56వ బూత్ ఇన్చార్జిగా ఎమ్మెల్యే శంకర్ నియామకం

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి డివిజన్లో పర్యటన, కీలక సమావేశం

విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 22:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అనివార్యమని అన్ని విధాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని నవీన్ యాదవ్ గెలుపు ఎవరు ఆపలేరనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్ 56వ బూత్ ఇన్చార్జిగా నియమించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాంత కాంగ్రెస్ నాయకులతో కీలక సమావేశాన్ని నిర్వహించి బూత్ పరిధిలో ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన కీలక నిర్ణయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు జూబ్లీహిల్స్ కు అవసరమని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం మాత్రం నెలల వ్యవధిలోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సుమారు రూ. 140 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. "గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోగా.. ఉన్న రేషన్ కార్డులను తొలగించి పేద ప్రజల కడుపు కొట్టింది. ప్రజా ప్రభుత్వం మాత్రం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేసి కడుపునిండా అన్నం తినేందుకు సన్న బియ్యాన్ని అందిస్తున్నదనీ మరోవైపు ఉచితంగా 200 యూనిట్లు కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, వంట గ్యాస్ సబ్సిడీ వంటి అనేకక్షేమ పథకాలను అందజేస్తున్నది" అని ఆయన వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అత్యధిక మెజారిటీ అందించాల్సిన బాధ్యత ఇక్కడి ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడి మీద ఉందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సమస్యలను వినేందుకు కూడా సమయం ఇచ్చేది కాదని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా ప్రభుత్వమని.. కష్టాలను, నష్టాలను చెప్పుకునే పేదలకు అవకాశం ఇస్తున్నదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కావలి కృష్ణ రాయికల్ శ్రీనివాస్ తుపాకుల శేఖర్ లింగారెడ్డిగూడెం అశోక్ సీతారాం కేకే కృష్ణ గంగమోని సత్తయ్య ఆవుల శివ శ్రీహరి కిట్టులు పాల్గొన్నారు.

# రెండో వన్డేకు సిద్ధమైన భారత్






**అడిలైడ్ వేదికగా ఆసీస్‌తో రెండో వన్డే**

**టీమ్ఇండియాజట్టులో కీలక మార్పులు**

**వాషింగ్టన్ సుందర్‌పై వేటుపడే అవకాశం**

**కుల్దీప్‌ను జట్టులోకి తీసుకునే అవకాశాలు**

ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో తొలి వన్డేలో ఓటమి పాలైన భారత్ కీలకమైన రెండో వన్డేకు సిద్ధమైంది. నేడు అడిలైడ్ వేదికగా ఇరుజట్లు మధ్య రెండో వన్డే జరగనుంది. తొలి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో విఫలమైన భారత్ ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా నెట్స్‌లో చెమటోడుస్తుంది. సిరీస్‌లో నిలవాలంటే భారత్‌కు ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. ఈ నేపథ్యంలో మ్యాచ్‌పై మరింత ఆసక్తి నెలకొంది. ఈ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తున్న ఓవల్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం కావడంతో భారీ స్కోర్లు నమోదు అయ్యే ఛాన్స్ ఉంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే చేసే అవకాశం ఉంది. మ్యాచ్ సాగే కొద్దీ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా మారనుంది. తొలి వన్డేకు అంతరాయం కలిగించిన వర్షం రెండో వన్డేలోనూ ప్రభావం చూపే సూచనలు కనిపిస్తున్నాయి. అడిలైడ్‌లో ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో మ్యాచ్‌పై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. మ్యాచ్ రోజు వర్షం ముప్పు తక్కువగానే ఉంటుందని వాతావరణ శాఖ చెబుతోంది.ఒత్తిడిలో బరిలోకి దిగుతున్న టీమ్ఇండియా తుది జట్టులో పలు మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫామ్‌లో ఉన్న కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడనుంది. అయితే నితీశ్ కుమార్ రెడ్డిని తప్పించి కుల్దీప్‌ను జట్టులోకి తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. కానీ, నితీశ్ బ్యాటింగ్‌లో ప్రభావం చూపే ఛాన్స్ ఉండడం అతడికి కలిసొచ్చే అంశం. ఇక తొలి వన్డేలో విఫలమైన హర్షిత్ రాణా స్థానంలో ప్రసిద్ధ్‌కృష్ణకు జట్టులో స్థానం కల్పించవచ్చు.టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తొలి మ్యాచ్‌లో తీవ్రంగా నిరాశపర్చారు. రోహిత్ 8 పరుగులు బాదితే, విరాట్ అసలు పరుగుల ఖాతానే తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ మ్యాచ్‌లోనైనా సీనియర్లు రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ కూడా రాణించాల్సి ఉంది. శ్రేయాస్ అయ్యర్ గాడిన పడాల్సి ఉండగా కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ ఫామ్ కొనసాగించాలి. పేసర్లు మహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్‌లు రాణించాల్సిన అవసరం ఉంది. వర్షం అంతరాయం కలిగించిన తొలి వన్డేలో ఆసీస్ విజయం సాధించి సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. దాంతో అడిలైడ్ వన్డే టీమిండియాకు చావో రేవోగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సిరీస్‌లో నిలవనుంది. లేదంటే సిరీస్ ఆసీస్ కైవసం కానుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు, ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగింది. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. బ్యాటింగ్ డెప్త్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. 8 మంది బ్యాటర్లు ఎందుకు అంటూ మాజీ క్రికెటర్లు మండిపడ్డారు. బ్యాటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తే బౌలింగ్ బలహీనంగా మారుతుందని విమర్శించారు. ఈ క్రమంలోనే అడిలైడ్ వన్డేలో టీమిండియా కుల్దీప్ యాదవ్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. అంతేకాకుండా అడిలైడ్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది.బంతి పాతబడిన తర్వాత స్పిన్నర్లకు అనుకూలిస్తోంది. ఈ క్రమంలోనే టీమిండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం కూడా ఉంది. తొలి వన్డేలో విఫలమైన హర్షిత్ రాణాపై వేటు వేసి కుల్దీప్ యాదవ్‌ను ఆడించవచ్చు. తద్వారా బ్యాటింగ్ డెప్త్‌తో పాటు బౌలింగ్ విభాగం కూడా పటిష్టం కానుంది. ఎక్స్‌ట్రా పేసర్‌గా నితీష్ కుమార్ రెడ్డి బాధ్యతలు పంచుకోనున్నాడు. ముగ్గురు పేసర్లతో ఆడాలని నిర్ణయిస్తే మాత్రం వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడుతుంది. గంభీర్ ఏ నిర్ణయం తీసుకుంటాడో చూడాలి. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టులో పెద్దగా మార్పులు జరిగే ఛాన్స్ లేదు.తొలి వన్డేలో అక్షర్ పటేల్ అటు బ్యాటర్‌గా ఇటు బౌలర్‌గా సత్తా చాటాడు. కుల్దీప్ యాదవ్ బరిలోకి దిగితే 9వ స్థానంలో ఆడుతాడు. స్పెషలిస్ట్ పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ ఆడనున్నారు. తొలి వన్డేలో పర్వాలేదనిపించిన బౌలర్లు రెండో వన్డేలో సత్తా చాటాల్సిన అవసరం ఉంది. యశస్వి జైస్వాల్, ప్రసిధ్ కృష్ణతో పాటు ధ్రువ్ జురెల్‌కు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది.మరోవైపు, ప్రత్యర్థి ఆస్ట్రేలియా తుది జట్టులోనూ మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలి వన్డేకు దూరమైన స్పిన్నర్ ఆడమ్ జంపా, అలెక్స్ కేరీ తిరిగి జట్టుతో కలిశారు. వీరిద్దరూ తుది జట్టులో ఆడడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో మాథ్యూ షార్ట్, మిచెల్ ఓవెన్ బెంచ్‌కు పరిమితం కానున్నారు. కెప్టెన్ మిచెల్ మార్ష్ అదిరే ఫామ్‌లో ఉండడం ఆ జట్టుకు అతిపెద్ద బలం. ట్రావిస్ హెడ్ ఫామ్‌లోకి వస్తే ఆసీస్‌కు తిరుగుండదు. అటు జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, నాథన్ ఎలిస్‌తో కూడిన బౌలింగ్ విభాగం మరోసారి భారత్ బ్యాటర్లకు సవాల్ విసరనుంది. మ్యాచ్ ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. అయితే ఈ అడిలైడ్ వన్డేకు కూడా భారీ అడ్డంకి ఏర్పడనుంది. ఈ మ్యాచ్‌కు కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అడిలైడ్‌లో వర్షాలు పడుతున్నాయి. మంగళవారం భారీ వర్షం కురిసింది. బుధవారం కూడా వరణుడు ప్రభావం చూపించే అవకాశం ఉంది. మ్యాచ్ రోజుకు వర్షం ముప్పు తక్కువగానే ఉన్నప్పటికీ.. ఈ లోపు తడిగా ఉన్న మైదానాన్ని ఆరబెట్టడం కష్టంగా మారనుంది.ముఖ్యంగా పిచ్‌పై తడి లేకుండా చేసేందుకు మైదాన సిబ్బంది తీవ్రంగా కష్టపడుతున్నారు. ఇందుకోసం యూవీ లైట్లను ఉపయోగిస్తున్నారు. అవి ఎక్కువ వేడిని ప్రసరింపజేసి పిచ్ త్వరగా ఆరేందుకు తోడ్పడనున్నాయి. వర్షం లేని సమయంలో ఈ లైట్లను వాడి పిచ్‌ను ఆరబెడుతున్నారు. పెర్త్ వన్డే తరహాలో భారీ వర్షం రాకున్నా.. స్వల్ప చిరజల్లులతో ఆటకు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. రోజంతా మైదానాన్ని మబ్బులు కమ్మేసే అవకాశాలు ఉన్నాయి. అడిలైడ్ పిచ్ ఆస్ట్రేలియాలోనే బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వికెట్. పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉంటుంది. బౌన్స్ లభిస్తోంది. బ్యాటర్లకు స్వర్గధామంగా ఉంటుంది. ఆస్ట్రేలియాలోనే స్పిన్నర్లకు అనుకూలంగా ఉండే వికెట్ కూడా ఇదే. బంతి పాతబడిన తర్వాత స్పిన్నర్లకు పట్టు చిక్కుతుంది. భారత్ తమ అత్యుత్తమ స్పిన్నర్లతో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది.**వన్డే సిరీస్ జట్లు:** టీమ్ఇండియా: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్. **ఆస్ట్రేలియా:** మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ, కూపర్ కొన్నోలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

## ప్రజల సమస్యల త్వరిత పరిష్కారానికి కృషి చేయాలి





- తొర్రూరు తహసిల్దార్ ఆదేశం
- కార్యాలయ సిబ్బందికి, జిపిఓలకు దిశానిర్దేశం
- తహసిల్దార్ కార్యాలయంలో కీలక సమావేశం
- మర్యాదపూర్వకంగా మాట్లాడాలి, భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వేగవంతం చేయాలి
- తొర్రూరు తహసిల్దార్ గడిల శ్రీనివాస్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ పస్తం),అక్టోబర్22:** ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, వేగవంతమైన సేవలను అందించేందుకు కృషి చేయాలని తొర్రూరు తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు (జిపిఓ) స్పష్టం చేశారు.బుధవారం కార్యాలయంలో జిపిఓలు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. **వేచి ఉండకుండా:** కార్యాలయానికి వచ్చే ప్రజలను ఎక్కువ సమయం వేచి ఉండకుండా వారి సమస్యలను పరిష్కరించాలి. **మర్యాదపూర్వక సంభాషణ:** ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంగా మాట్లాడాలి. **త్వరగా పరిష్కారం:** ప్రజలకు ఉన్న సమస్యలను అతి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి. **భూ సమస్యలు:** భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి. **సర్టిఫికెట్లు:** సర్టిఫికెట్ల విషయంలో స్థానికంగా విచారణ చేసి, పనిని వేగంగా పూర్తి చేయాలి. త్వరితగతిన ప్రజలకు సేవలు అందించి, కార్యాలయం పట్ల మంచి అభిప్రాయం ఏర్పడేలా కృషి చేయాలని తహసిల్దార్ ఈ సందర్భంగా సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్,గిరిధవార్, సీనియర్ అసిస్టెంట్, ఏఎస్ఓ, కార్యాలయం సిబ్బందిలు పాల్గొన్నారు.

## భారత అభిమానుల అపోహ సరికాదు

**• టీమిండియా దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్**



కొత్త సారథి నాయకత్వంలో పాత కెప్టెన్లు సరిగ్గా ఆడరనే వాదనను టీమిండియా దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తప్పుబట్టాడు. ఇది అపోహ మాత్రమేనని, ఇలా ఎవరూ ఆడరని స్పష్టం చేశాడు. రోహిత్ శర్మ నుంచి టీమిండియా వన్డే సారథ్య బాధ్యతలను శుభ్‌మన్ గిల్ అందుకున్న సంగతి తెలిసిందే. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి మ్యాచ్‌తో శుభ్‌మన్ గిల్ వన్డే సారథ్యం మొదలవ్వగా.. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యారు. దాంతో కొత్త కెప్టెన్ నాయకత్వంలో పాత సారథి ఆడకపోవడం కొత్త కాదని ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు.ఈ వాదనపై తాజాగా మాట్లాడిన గవాస్కర్ అసహనం వ్యక్తం చేశాడు. ఇలా ఏ ఆటగాడు చేయడని స్పష్టత ఇచ్చాడు. 'గత కొన్నేళ్లుగా భారత అభిమానులకు ఓ అపోహ ఉంది. కొత్త సారథి నాయకత్వంలో పాత కెప్టెన్ సరిగ్గా ఆడడని భావించడం అలవాటుగా మారిపోయింది. తమ అత్యుత్తమ క్రికెట్‌ను ప్రదర్శించకుండా నూతన కెప్టెన్‌ను ఇబ్బంది పెడుతున్నారంటూ కామెంట్స్ చేస్తారు. వారికి నిజంతో పనిలేదు. అసలు వాస్తవం ఏంటంటే.. కెప్టెన్సీ మార్చాక అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వకపోతే జట్టులో నుంచి తప్పిస్తారని కూడా ఆటగాడికి తెలుసు. అలాంటప్పుడు సారథ్యం కోల్పోయినందుకు ఎంత బాధపడినా.. ఏ ఆటగాడు కూడా ఉద్దేశపూర్వకంగా సరిగ్గా ఆడకుండా ఉండడు.ఇద్దరు సీనియర్ ఆటగాళ్లను నయా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ హ్యాండిల్ చేయగలడా చాలా మందికి ఉన్న సందేహం. వన్డే సిరీస్‌కు ముందే శుభ్‌మన్ గిల్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. కెప్టెన్‌గా వచ్చినా సరే వారిద్దరితో తన సంబంధాలు ఎప్పటిలానే కొనసాగుతాయని తెలిపాడు. అవసరమైనప్పుడు వారి సూచనలు, సలహాలు తీసుకోవడానికి ఏ మాత్రం వెనుకడుగు వేయనని కూడా చెప్పాడు. ఈ ఇద్దరి వల్ల గిల్‌కే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. అత్యుత్తమ వన్డే ప్లేయర్లు జట్టులో ఉంటే కెప్టెన్‌కే లాభం.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

## నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం

భారతదేశ స్టార్ ఒలింపిక్ అథ్లెట్ నీరజ్ చోప్రాకు బుధవారం భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ పదవి లభించింది. క్రీడల్లో ఆయన సాధించిన గొప్ప విజయాలు, యువతను ప్రేరేపించినందుకు నీరజ్‌కు ఈ గౌరవం దక్కింది. ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సైనిక దళాల అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది సమక్షంలో ఆయనకు ఈ పదవిని అందజేశారు. నీరజ్ చోప్రా నాయిబ్ సుబేదార్ హోదాలో 2016లో భారత సైన్యంలో చేరారు. 2021లో ఆయనకు పదోన్నతి లభించి సుబేదార్ పదవిని పొందారు. ది గెజెట్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఈ నియామకం ఏప్రిల్ 16 నుండి అమలులోకి వచ్చింది. 2016లో ఆయన భారత సైన్యంలో చేరారు. అథ్లెటిక్స్‌లో నిరంతర మంచి ప్రదర్శన కారణంగా 2018లో అర్జున అవార్డుతో సత్కారం పొందారు.. ఆ తర్వాత మూడేళ్లకు ఆయన టోక్యో ఒలింపిక్స్‌లో పురుషుల జావెలిన్ త్రోలో బంగారు పతకం సాధించి చరిత్ర సృష్టించారు. ఈ ఒక్క విజయంతో ఆయన భారతదేశంలోని లక్షలాది మంది యువతకు స్ఫూర్తినిచ్చారు. 2021లో ఆయనకు ఖేల్ రత్న అవార్డు లభించింది. నీరజ్ చోప్రా భారత అథ్లెటిక్స్‌కు చేసిన కృషి అసమానమైనది. 2022లో ఆయనకు పరమ విశిష్ట సేవా పతకం లభించింది, ఇది భారత సైన్యం ద్వారా అందించబడే అత్యున్నత గౌరవం. ఈ అన్ని విజయాల మధ్య నీరజ్ చోప్రా కారణంగా భారతదేశంలో అథ్లెటిక్స్




మరియు జావెలిన్ త్రో ఒక కొత్త క్రీడా తరంగాన్ని సృష్టించాయి. ఆయన విజయం అనేక మంది యువతకు ఈ క్రీడను ఎంచుకోవడానికి ప్రేరణగా నిలిచింది. జావెలిన్ త్రోలో నిరంతరం లభిస్తున్న విజయాల ఆధారంగా ఆయనకు 2022లో సుబేదార్ మేజర్ పదవికి పదోన్నతి లభించింది. అదే సంవత్సరంలో ఆయనకు భారతదేశ నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మశ్రీ అవార్డుతో సత్కరించబడ్డారు. నీరజ్ చోప్రా చివరిసారిగా ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడ్డారు, అక్కడ ఆయన ఎనిమిదవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆయన ప్రదర్శన ఎప్పుడూ దేశానికి గర్వకారణంగా నిలుస్తుంది.

# మోస్ట్ వాంటెడ్ సైనికుడు..

## ఆసక్తికరంగా ప్రభాస్ కొత్త సినిమా పోస్టర్!


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన అభిమానులకు పుట్టినరోజు కానుక ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం టైటిల్‌ను రేపు ప్రకటించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేసి అంచనాలను పెంచింది. ప్రస్తుతం 'రాజాసాబ్' చిత్రంతో బిజీగా ఉన్న ప్రభాస్, ఆ తర్వాత 'సీతారామం' ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే.
తాజాగా ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన పోస్టర్‌లో సైనికుడి దుస్తుల్లో ఉన్న ప్రభాస్ కాళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి. 'ఒక సైనికుడు ఒంటరిగా కవాతు చేస్తాడు' (%ూా ూశీశ్రీఎఱవతీ మీఱతీఎష్ట్రవం ూాశ్రీశీఅవ%), '1932 నుంచి మోస్ట్ వాంటెడ్' (%వీశీర్ ఝుత్వం ూఱఅఎవ% 1932) వంటి క్యాప్షన్లు సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతున్నాయి. ఈ సినిమా టైటిల్‌ను ప్రభాస్ పుట్టినరోజైన




అక్టోబర్ 23న ఉదయం 11:07 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు.ఇప్పటికే ఈ సినిమా రెండో ప్రపంచ యుద్ధం నేపథ్యంలో సాగే ఒక పీరియాడిక్ ప్రేమకథగా ప్రచారం జరుగుతోంది. అయితే, తాజా పోస్టర్‌లోని క్యాప్షన్లను బట్టి ఇందులో స్పై థ్రిల్లర్ అంశాలు కూడా ఉండొచ్చని అభిమానులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభాస్ పాత్రపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన కొత్త నటి ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం.
'సీతారామం' వంటి క్లాసిక్ ప్రేమకథతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన హను రాఘవపూడి, ప్రభాస్‌తో సినిమా చేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

# 'డ్యూడ్'కు ఇళయరాజా షాక్..

## మరోసారి లీగల్ చిక్కుల్లో మైత్రీ!




ఒకవైపు కలెక్షన్ల వర్షం, మరోవైపు కాపీరైట్ వివాదం.. ప్రస్తుతం టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ పరిస్థితి ఇది. వారు నిర్మించిన లేటెస్ట్ చిత్రం 'డ్యూడ్', దీపావళి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకుపోతోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 90 కోట్లకు పైగా గ్రాస్‌తో వంద కోట్ల క్లబ్ వైపు పరుగులు తీస్తున్న ఈ సినిమాకు, ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. లెజెండరీ మ్యూజిక్ కంపోజర్ ఇళయరాజా, 'డ్యూడ్' సినిమా మేకర్స్‌పై అధికారికంగా ఫిర్యాదు చేశారు. తన అనుమతి లేకుండా, తన పాపులర్ సాంగ్ "కరుత మచ్చాన్"ను సినిమాలో ఉపయోగించుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ వార్త ఇప్పుడు కోలీవుడ్, టాలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న టైమ్‌లో ఈ వివాదం తెరపైకి రావడం గమనార్హం. నిజానికి, మైత్రీ మూవీ మేకర్స్‌కు, ఇళయరాజాకు మధ్య ఇలాంటి వివాదం తలెత్తడం ఇది మొదటిసారి కాదు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే, అజిత్ హీరోగా వారు నిర్మించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా విషయంలో ఇళయరాజా లీగల్ నోటీసులు పంపారు. ఆ సినిమాలో తన అనుమతి లేకుండా మూడు పాటలను ("ఒత్త రూబా తారెన్", "ఇళమై ఇదో ఇదో", "ఎన్ జోడి మంజ కురువి") వాడటమే కాకుండా, వాటిని మార్చారని ఆయన ఆరోపించారు. కాపీరైట్ ఉల్లంఘన కింద 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, పాటలను సినిమా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ, తాము ఆ పాటల హక్కులను సోనీ మ్యూజిక్ వంటి సంస్థల నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేశామని, ఒక్కో పాటకు ?15-20 లక్షలు చెల్లించామని వివరణ ఇచ్చింది. అన్ని నిబంధనలను పాటించామని వారు తెలిపారు. ఈ కేసు ఇంకా కోర్టులో నడుస్తుండగానే, ఇప్పుడు 'డ్యూడ్' విషయంలో మరోసారి అదే తరహా వివాదం మొదలైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కేసు ఇంకా తేలకముందే, 'డ్యూడ్' సినిమాలో తన పాటను అనుమతి లేకుండా వాడటంపై ఇళయరాజా తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ తాజా ఫిర్యాదుపై మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

# రిస్క్ చేయాలని డిసైడైన జాన్వీ కపూర్

ఎవరికైనా సక్సెస్, ఫెయిల్యూర్లు సహజం. అయితే సక్సెస్ ఎవరికైనా కిక్కిస్తే ఫెయిల్యూర్ మాత్రం చాలా డిజప్పాయింట్ చేస్తుంది. అయితే కొందరు మాత్రం ఫెయిల్యూర్ ను దృష్టిలో పెట్టుకుని, మళ్లీ అలాంటివి రాకుండా జాగ్రత్త పడితే, ఇంకొందరు మాత్రం ఫెయిల్యూర్ వచ్చినంత మాత్రాన దిగులు పడుతూ కూర్చుంటే ఎలా అని కెరీర్లో ముందుకెళ్తూ ఉంటారు. జాన్వీ కపూర్ ఇందులో ఆఖరి కోవలోకి వస్తుంది. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా జాన్వీ నుంచి వచ్చిన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్న ఫలితాల్ని అందుకోలేకపోయాయి. అయినప్పటికీ జాన్వీ కృంగి పోలేదు. యాక్షన్ సినిమాకు ఓకే చెప్పిన జాన్వీ ఆ సినిమాలు ఫ్లాప్ అయినా జాన్వీ మాత్రం తర్వాతి సినిమాను లైన్ లో పెట్టి అందరికీ షాకిచ్చింది. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధాన పాత్రల్లో కరణ్ జోహార్ నిర్మాణంలో ఓ కొత్త యాక్షన్ డ్రామాకు జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే జాన్వీ ఈ సినిమా ఒప్పుకోవడానికి కారణం.. తాను కేవలం రొమాంటిక్ సినిమాలు మాత్రమే కాదు, ఏ జానర్ సినిమాలైనా చేయగలనని నిరూపించుకోవాలనుకోవడం. రాజ్ మెహతా దర్శకత్వంలో రానున్న ఈ సినిమా యాక్షన్, రివెంజ్, ఇంటెన్స్ డ్రామాతో రూపొందనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ మూవీలో జాన్వీకి చాలా స్ట్రాంగ్ రోల్ దక్కిందని, ఈ సినిమా ద్వారా తన ఎనర్జీ, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ ను మరింత బలంగా చూపించే అవకాశముందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఫ్యాన్స్ మాత్రం టైగర్ ష్రాఫ్, లక్ష్యతో జాన్వీ కెమిస్ట్రీ ఎలా ఉంటుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు. రెండు ఫ్లాపుల తర్వాత జాన్వీ ఇలాంటి అడుగు వేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఇలాంటి సినిమాలు ఎంచుకుని, ఫ్లాపులు తన కెరీర్ ను డిసైడ్ చేయలేవని జాన్వీ నిరూపించుకోవాలని చూస్తుంది. అంతేకాదు, నటిగా కూడా తనను ఛాలెంజ్ చేసే సినిమాలను ఎంచుకోవాలని డిసైడై, అలాంటి క్యారెక్టర్లపైనే జాన్వీ ఫోకస్ చేసి రిస్క్ చేయడానికి కూడా జాన్వీ రెడీ అయిందని బాలీవుడ్ మీడియా వర్గాలంటున్నాయి. ఈ సినిమా సక్సెస్ అయితే ఇప్పటివరకు ఉన్న జాన్వీ క్రేజ్ మరో లెవెల్ కు వెళ్లడం ఖాయం. ఎవరైనా వరుస ఫ్లాపులు వచ్చినప్పుడు సేఫ్ ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని హిట్ అందుకోవాలని చూస్తారని, కానీ జాన్వీ మాత్రం భిన్నంగా ఆలోచించి తన సత్తా ఏంటో చాటాలని కసిగా ఉందని, ఏ నటికైనా ఇలాంటి లక్షణమే ఉండాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు



# నాన్నలాగే కష్టపడి పేరు తెచ్చుకుంటా

## విక్రమ్ తనయుడు ధ్రువ్



తమిళంలో సంచలన విజయం సాధించిన 'బైసన్' చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిత్ర కథానాయకుడు ధ్రువ్ విక్రమ్ మాట్లాడుతూ సినిమా కోసం తాను పడిన కష్టాన్ని వివరించారు. ఈ పాత్ర కోసం సుమారు మూడేళ్లు కష్టపడ్డానని, కబడ్డీలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నానని తెలిపారు. చిత్రీకరణ సమయంలో పలుమార్లు గాయపడినట్లు, ఎడమ చేయి విరగడంతో పాటు మూడు పళ్లు కూడా దెబ్బతిన్నాయని ఆయన చెప్పుకొచ్చారు.
"ఈ సినిమా కోసం హైదరాబాద్ ప్రమోషన్‌కు రావడం ఎంతో సంతోషంగా ఉంది. సినిమా నంబర్ల గురించి కాకుండా ప్రేక్షకుల ప్రేమ సంపాదించడమే నాకు ముఖ్యం. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా మా నాన్న విక్రమ్ స్టార్ అయ్యారు. నేను కూడా ఆయనలాగే కష్టపడి తెలుగు వారి అభిమానాన్ని పొందాలని కోరుకుంటున్నాను" అని ధ్రువ్ అన్నారు. తనకు తెలుగులో డైలాగ్స్ రాసిచ్చింది 'హాయ్ నాన్న' డైరెక్టర్, తన స్నేహితుడు శౌర్య అని ఆయన తెలిపారు.
కథానాయిక అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, దర్శకుడు మారి సెల్వరాజ్ దర్శకత్వంలో పనిచేయాలన్న తన కల ఈ చిత్రంతో నెరవేరిందని చెప్పారు. "మారి సెల్వరాజ్ మొదటి సినిమా చూసినప్పటి నుంచే ఆయనతో పనిచేయాలని ఉండేది. ఈ సినిమా ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ధ్రువ్ డెడికేషన్ చూసి నిజంగా ఆశ్చర్యపోయాను. తమిళంలో వచ్చిన అద్భుతమైన స్పందన తెలుగులో కూడా వస్తుందని నమ్ముతున్నాను" అని ఆమె అన్నారు. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, నీలం స్టూడియోస్ పతాకాలపై పా. రంజిత్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రానికి మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. అర్జున అవార్డు గ్రహీత, కబడ్డీ క్రీడాకారుడు మణతి గణేశన్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. క్రీడా స్ఫూర్తితో పాటు సామాజిక అంశాలను స్పృశిస్తూ రూపొందిన ఈ చిత్రం ఈ నెల 24న జగదంబే ఫిల్మ్స్ బ్యానర్‌పై తెలుగులో విడుదల కానుంది.

# వరప్రసాద్ సెట్ లో పెళ్లి కాని ప్రసాద్..!

అనిల్ రావిపూడి డైఎర్క్షన్ లో మెగాస్టార్ చిరంజీవి లీడ్ రోల్ లో వస్తున్న సినిమా మన శంకర వర ప్రసాద్. ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తుంది. సినిమాకు భీంస్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పటికే మన శంకర వరప్రసాద్ గారు నుంచి వచ్చిన టీజర్ తో పాటు మీసాల పిల్ల సాంగ్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమాలో చిరంజీవిని వింటేజ్ కామెడీ టైమింగ్ తో చూపించే ప్రయత్నం చేస్తున్నాడట అనిల్ రావిపూడి. ఐతే మన శంకర వరప్రసాద్ సినిమాలో విక్టరీ వెంకటేష్ క్యామియో కూడా ఉంటుందని తెలుస్తుంది. అనిల్ రావిపూడి వెంకటేష్ కాంబినేషన్ లో 3 సూపర్ హిట్ సినిమాలు.. సినిమాలో వెంకటేష్ రోల్ ఏంటన్నది తెలియదు కానీ చిరంజీవి, వెంకటేష్ ఇద్దరు స్క్రీన్ మీద అలా మెరిసే సీన్స్ అన్నీ నెక్స్ట్ లెవెల్ అనిపిస్తాయట. అనిల్ రావిపూడి వెంకటేష్ కాంబినేషన్ లో 3 సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. ఈ సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. వెంకటేష్ సెంటిమెంట్ ని చిరంజీవి సినిమాకు వాడేస్తున్నాడు అనిల్ రావిపూడి. మన శంకర వర ప్రసాద్ సినిమా షూటింగ్ లో సోమవారం నుంచి వెంకటేష్ పాల్గొన్నారు.

